క్లుప్తంగా

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలసిన రమేష్‌రెడ్డి



తాడిపత్రిటౌన్: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కొనుదల రమేష్ రెడ్డి పులివెందులలో మంగళవారం వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా తాడిపత్రి రాజకీయ పరిస్థితులపై చర్చించారు. పార్టీ కార్యక్రమాలు చురుగ్గా నిర్వహించి పార్టీ కార్యకర్తలకు అండగా నిలవడంతోపాటు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జగన్ సూచించినట్లు ఆయన తెలిపారు.

పండ్ల తోటల సాగు చేపట్టండి

గుత్తి రూరల్/పామిడి/పెద్దవడుగూరు: ఉపాధి హామీ పథకం ద్వారా పంట్ల తోటల సాగుకు ప్రభుత్వం చేయూతనిస్తోందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సూచించారు. గుత్తి మండలంలోని కరిడికొండ గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల సాగుకు రైతులకు మొక్కలను పంపిణీ చేసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ఆర్డీఓ శ్రీనివాస్, డీఎల్‌డీఓ విజయలక్ష్మి, ఎంపీడీఓ ప్రభాకర్ నాయక్ , ఏపీఓ రమేష్ పాల్గొన్నారు. అలాగే పామిడి మండలంలో మొక్కలు నాటే ప్రక్రియను ఎంపీడీఓ కే తేజోత్స్న లాంఛనంగా ప్రారంభించారు. అదేవిధంగా పెద్దవడుగూరు గ్రామంలోని రైతు లక్ష్మీనారాయణ పొలంలో ఉపాధి హామీ పథకం ద్వారా మామిడి మొక్కలు పెంపకం కార్యక్రమం చేపట్టారు. ఏపీఓ విజయభారతి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి



వైవీఆర్‌ను కలసిన చుక్కలూరు దిలీప్‌రెడ్డి

పామిడి: గుంతకల్లులో మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డిని ఆయన క్యాంప్ కార్యాలయంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ నూతన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చుక్కలూరు దిలీప్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన ఎంపికకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డితో పాటు పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యక్షురాలు వై.నైరుతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన బాధ్యతను వమ్ముచేయక పార్టీ అభ్యున్నతికి పాటుపడడమే కాకుండా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకోవడానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు భూమి పూజ

శింగనమల: శింగనమల సమీపంలోని మరువకొమ్మ క్రాస్‌లో 544–డీ రోడ్డు సమీపంలో రుష్యశృంగ మహాముని, శ్రీరంగరాయలు విగ్రహాలను ఏర్పాటు చేయడానికి గ్రామప్రజలు భూమి పూజ చేశారు. మంగళవారం శింగనమల, శివపురం గ్రామస్తులు పూజా కార్యక్రమం నిర్వహించారు. శింగనమలలో ప్రసిద్ధి చెందిన రుష్యశృంగుడు , చెరువును నిర్మించిన శ్రీరంగరాయులు విగ్రహాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామని గ్రామస్తులు రాంచరణ్, తిరుపతయ్య తదితరులు తెలిపారు.

సమస్యలు త్వరగా పరిష్కరిస్తాం

యాడికి: మండల కేంద్రంలో గత నెల 16న నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ కు ఇచ్చిన అర్జీలను త్వరలోనే పరిష్కరిస్తామని డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం ఆయన యాడికి తహసీల్దార్ కార్యా లయంలో తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి, ఎంపీడీఓ వీర్రాజుతో సమావేశమై అర్జీదారులతో మాట్లాడారు. మండల కేంద్రంలో వేములపాడు రహదారిలో ఉన్న పాత బస్టాండు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, యాడికి కాలువకు నీరు విడుదల, నియోజకవర్గ పరిధిలో సదరన్ పరీక్ష కేంద్రం ఏర్పాటు, క్రీడల కోసం స్థలం ఏర్పాటు సమస్యలపై అర్జీలు రావటంతో.. వాటికి త్వరగా పరిష్కారం చూపుదావన్నారు.

హంస వాహనంపై రుక్మిణీ పాండురంగస్వామి



పామిడి: పట్టణంలో రుక్మిణీ పాండురంగస్వామి బ్రహోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామి వారు హంస వాహనంపై ఊరేగారు. రంగసుభే ఫిర్కా ఆధ్వర్యంలో రుక్మిణీ పాండురంగస్వామిని దిండి భజనల నగర ప్రదర్శన గావించారు. అలాగే స్థానిక పెద్ద విఠోబ దేవాలయంలో బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని సోమవారం రాత్రి దబ్బేదార్ ఫిర్కా ఆధ్వర్యంలో రుక్మిణీ పాండురంగస్వామి కల్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేవారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు రాజశేఖర్‌రావు, శ్రీనివాసరావు, రఘునాథ్‌దత్తు, వెంకటేశ్వరరావు, ముకుందారావు తదితరులు పాల్గొన్నారు.

పేదల గుండెచప్పుడు వైఎస్సార్



గుంతకల్లుల్లో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, పార్టీశ్రేణులు



శింగనమలలో నినాదాలు చేస్తున్న మాజీ మంత్రి సాకే శైలజానాథ్



వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పేరం స్వర్ణలత తదితరులు

- ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు
- నివాళులర్పించిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

తాడిపత్రి, గుంతకల్లు, శింగనమల నియోజకవర్గాల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలుతో వైఎస్సార్ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్లు అందజేయడంతోపాటు అన్నదానం తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

గుంతకల్లుటౌన్/గుత్తి/గుత్తిరూరల్/పామిడి: ప్రజా సంక్షేమ రథసారధి, పేదల గుండెచప్పుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త వై.వెంకటరామిరెడ్డి అన్నారు. మంగళవారం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో వైఎస్సార్ 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గుంతకల్లులోని పార్టీ కార్యాలయం నుంచి వైఎస్సార్ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీగా వచ్చి మహానేత విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైవీఆర్ కేక్‌ను కట్ చేసి స్వీట్లను పంచిపెట్టారు. వైవీఆర్ మాట్లాడుతూ రైతన్నలను రారాజులను చేసిన ఘనత వైఎస్సార్‌దేనన్నారు. జలయజ్ఞం ద్వారా అనేక నీటి ప్రాజెక్టులను నిర్మింపచేసి కరువుసీమ సస్యశ్యామలం చేసిన అపరభగీరథుడని ఆయన కొనియాడారు. ఆరోగ్యశ్రీ ద్వారా గరీబోళ్లకు ఖరీదైన కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించిన ప్రజావైద్యుడన్నారు. ఆ మహనీయుడి ఆశయాల సాధనే వైఎస్సార్‌సీపీ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భవాని, వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జింకల రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గాదిలింగేశ్వరబాబు, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు ఎండీ.ఖలీల్, పి.రాము, సీనియర్ నేతలు యుగంధర్‌రెడ్డి, ఎస్వీఆర్ మోహన్, మల్లికార్జునశాస్త్రి, సుంకప్ప, నూర్‌నిజామి, భీమలింగప్ప, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, కోఆప్షన్‌సభ్యులు, కౌన్సిలర్లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, వార్డు ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే ఎస్సీసెల్ పట్టణ అధ్యక్షుడు పెయింటర్ నరేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ భవాని, వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, ఎస్సీసెల్ నియోజకవర్గం అధ్యక్షుడు వీరేష్, సీనియర్ నాయకులు బావన్న, పెయింటర్ హరి పాల్గొన్నారు.

❒ గుత్తిలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా నాయకులు మంజునాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వన్నూర్‌బీ, ఎంపీపీ విశాలాక్షి, వైస్ చైర్మన్ వరలక్ష్మి, పట్టణ, మండల కన్వీనర్లు మధుసూదన్ రెడ్డి, గంగరాజు, మాజీ జడ్పీటీసీ ప్రవీణ్ కుమార్ యాదవ్, పంచాయతీ రాజ్ వింగ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సీవీ రంగారెడ్డి, మాజీ కన్వీనర్లు పీరా, గోవర్ధన్ రెడ్డి, క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు వైపీ బాబు, ఉపాధ్యక్షులు శామ్యూల్, మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు హేమలతా రెడ్డి, జిల్లా కార్యదర్శి గురు ప్రసాద్ యాదవ్, సీనియర్ నాయకులు రామ సుబ్బారెడ్డి, రవూఫ్, మల్లి, రమేష్‌రెడ్డి తదితరులు వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు.

❒ గుత్తి మండలంలోని బేతాపల్లిలో దివంగత ముఖ్యమంత్రి మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, గంగరాజు, హరికృష్ణ, ఆంజనేయులు, కంబగిరి, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

❒ పామిడిలో వైఎస్సార్‌సీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి పెమ్మక చెన్నకేశవరెడ్డి, పట్టణ, రూరల్ కన్వీనర్లు నాగూరు ఈశ్వర్‌రెడ్డి, రమావత్ రామకృష్ణనాయక్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి ఘనంగా మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చుక్కలూరు దిలీప్‌రెడ్డి, వైఎస్ కన్వీనర్లు సల్లావుద్దీన్, హరినాథ్‌రెడ్డి, చుక్కలూరు రామకృష్టారెడ్డి, బీసీ, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు బోయ రామచంద్ర, సాకే ఓబులేసు, బీసీసెల్ పట్టణ కన్వీనర్ చీమల నగేష్, ముస్లీం మైనార్టీ నాయకులు బీ ఆసిఫ్, ఎన్ మహమ్మద్ గౌస్, పీ అనిల్ కుమార్‌రాజా, పెద్ద కాలువ వినోద్, సుధాకర్, రాజు, చాకలి సుంకన్న, బోయ రమణ, జిలాన్, ప్రసాద్ పాల్గొన్నారు.

పండుగలా వైఎస్సార్ జయంతి

తాడిపత్రిటౌన్/యాడికి/పెద్దవడుగూరు: తాడిపత్రి నియోజకవర్గంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి జయంతి వేడుకలు ఊరువాడా పండుగలా నిర్వహించారు. తాడిపత్రి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాలతో వైఎస్సార్‌పీపీ రాష్ట్ర కార్యదర్శి కొనుదల రమేష్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు ఫయాజ్‌బాషా, మహిళా కార్యదర్శి పేరం స్వర్ణలత, రాష్ట్ర సహాయకార్యదర్శి జిలాన్‌బాషా ఆధ్వర్యంలో పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు. వైఎస్సార్ సర్కిల్‌లోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే కొనుదల రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో తాడిపత్రిలోని పలు అనాథ , వృద్ధాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా రమేష్‌రెడ్డి, ఫయాజ్ బాషా మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలు అందజేసి దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదల హృదయాల్లో నిలిచిపోయారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సీఎం కావడం తథ్యమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కంచం రామ్మోహన్‌రెడ్డి, పేరం ప్రతాప్‌రెడ్డి, నరసింహారెడ్డి , ఓబులరెడ్డి, హనుమంతరెడ్డి, రేవతి, నాగూర్ షరీఫా, నాగేశ్వరెడ్డి, జబ్బార్, లక్ష్మీరంగయ్య, డీవీ కుమార్, సాయిరెడ్డి, కిట్టా, తదితరులు పాల్గొన్నారు. అలాగే తాడిపత్రి మండలంలో నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో శివారెడ్డి, నాగార్జునరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, వెంకటరామిరెడ్డి, శ్యామ్, ఖలందర్, రాజబాబు, రమేష్, జయపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

❒ పెద్దపప్పూరు మండలంలోని చీమలవాగుపల్లిలో దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు శ్యాంసుందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రామూర్తిరెడ్డి, నియోజకవర్గ పంచాయితీ వింగ్ అధ్యక్షులు యోగేశ్వరెడ్డి, రంగేశ్వరెడ్డి, రామచంద్రారెడ్డి, రమేష్‌నాయుడు, గార్లదిన్నె అమర్‌నాథరెడ్డి, రామాంజులరెడ్డి, లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

❒ యాడికి మండలంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ వెంకట రామిరెడ్డి, మండల కన్వీనర్ సంజీవరాయుడు, సీనియర్ నాయకులు బొంబాయి రమేష్ నాయుడు, బాలా రమేష్ బాబు, భోగాతి బ్రహ్మనంద రెడ్డి , దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఉపేంద్ర గౌడ్, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మిదేవి, జిల్లా బీసీ కార్యదర్శి నాగేష్, యాడికి ఉప సర్పంచు కాసా చంద్రమోహన్ సర్పంచు పద్మనాభ రెడ్డి, నాయకులు సుబ్బారెడ్డి, కోనా వెంకట శివారెడ్డి, కోనా దేవనాథ రెడ్డి, సాంబశివుడు, జయక్రిష్ణ, శివ కేశవ రెడ్డి, వెంకటరామి రెడ్డి పాల్గొన్నారు.

❒ పెద్దవడుగూరు మండలంలో ఏ.తిమ్మాపురం, రావులుడికి, పెద్దవడుగూరు గ్రామ పంచాయతీల్లో వైఎస్సార్ జయంతి వేడుకను నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు గూడూరు సూర్యనారాయణ రెడ్డి, కన్వీనర్ ఎద్దుల శరభారెడ్డి, వెంకటస్వామిగౌడ్, శేషారెడ్డి , పాశం రంగస్వామి, గోవర్ధన్‌రెడ్డి, గుత్తిఅనంతపురం సర్పంచ్ మురళీమోహన్ రెడ్డి, చిన్నవడుగూరు సర్పంచ్ వెంకటరణారెడ్డి, మల్లేనిపల్లి నాగరాజు, దస్తగిరి, వాల్మీకి శేఖర్, బాలచంద్ర, గోపీ, బ్రహ్మనందరెడ్డి, ఆచారి, వాసు, నాగభూషణ, వెంకటాంపల్లి గోవర్ధన్, మల్లేశ్వర రెడ్డి, ధన, ఈశ్వరయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.



గుంతకల్లుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న నైరుతిరెడ్డి తదితరులు



గుత్తిలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



గుత్తి మండలం బేతాపల్లిలో వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



పామిడిలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో వైఎస్ విగ్రహానికి నివాళి



తాడిపత్రి మండలం బ్రాహ్మణపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైస్సార్‌సీపీ నేతలు



పెద్దపప్పూరు మండలం చీమలవాగుపల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు



యాడికిలో విగ్రహం వద్ద వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

అపర భగీరథుడు వైఎస్సార్

శింగనమల/నార్పల/గార్లదిన్నె/యల్లనూరు/బుక్కరాయసముద్రం/పుట్లూరు: దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమ రంగాలకు పెద్ద పీట వేసి, అపర భగీరథుడిగా నిలిచారని మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్ అన్నారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఆయన పాల్గొని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శింగనమలలో మండల కన్వీనర్ పూలప్రసాద్ అధ్యక్షతన మహానేత విగ్రహంకు పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి, సీహెచ్‌సీలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. అలాగే రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లుర్పించారు. శైలజానాథ్ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనలో పేదలకు పక్క గృహాలు, ఆరోగ్య శ్రీ, 108, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, తదితర సంక్షేమ పథకాలు అందించి అదుకున్నారన్నారు. నియోజకవర్గంలో సాగునీరు, తాగునీరుకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, శింగనమల చెరువుకు నాలుగు సంవత్సరాలు హెచ్చెల్సీ నీరు విడిపించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ మాజీ సమన్వయకర్త వీరాంజనేయులు, నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి, తరిమెల వంశీ గోకుల్‌రెడ్డి, తరిమెల భాస్కర్‌రెడ్డి, సర్పంచ్‌లు, నాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

- నార్పలలో నిర్వహించిన వైస్సార్ జయంతి కార్యక్రమంలో శింగమల సమన్వయకర్త శైలజానాథ్, అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, ఎంఎస్ఎఈ మాజీ డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ ఖాదర్‌వలీఖాన్, జెడ్పీ వైస్‌చైర్మన్ నాగరత్నమ్మ, ఎంపీపీ నాగేశ్వరావు,ఉప సర్పంచు గవ్వల శ్రీరాములు, నాయకులు రాంభూపాల్ రెడ్డి, రామాంజనేయులు, పక్కీరెడ్డి, వెంకటనారాయణరెడ్డి, రంగారెడ్డి, అమీర్, బాలనాగిబయన్న, దాడితోట బాషా, దంతాని రాముడు, గుత్తి గోపాల్, శివయ్య, చికెన్ గోపాల్, భరత్, మోహన్, ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.
- గార్లదిన్నెలో నిర్వహించిన వైఎస్సార్ జయంతి కార్యక్రమంలో శింగమల సమన్వయకర్త శైలజానాథ్,నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ శైలజానాథ్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహంకు క్షీరాభిషేకం చేసి,పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచు సుబ్బమ్మ, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి వంశీ గోకుల్ రెడ్డి, మండల కన్వీనర్ ఎల్లారెడ్డి, ఎంపీపీ వెంకటనారాయణ, వైస్ ఎంపీపీ కుంచం రామ్మోహన్‌రెడ్డి, జంబులదిన్నె సొసైటీ మాజీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, నియోజక వర్గ రైతు విభాగం అధ్యక్షులు పుల్లారెడ్డి,పాలి ఏకరి కార్పొరేషన్ మాజీ రాష్ట్ర డైరెక్టర్ పరంధామ, వాణిజ్య విభాగం అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ఆర్టీఐ విభాగం అధ్యక్షులు నాగరాజు.మేధావుల సంఘం అధ్యక్షుడు అనిల్‌కుమార్‌రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నీలం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కల్లూరు,మర్తాడు, తిమ్మంపేట, తలగాచిపల్లిలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.
- యల్లనూరులో నిర్వహించిన వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి కార్యక్రమంలో సమన్వయకర్త సాకే శైలజానాథ్, ఎంపీపీ గంగాదేవి, జెడ్పీటీసీ భోగాతి ప్రతాప్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి పసుపులేటి పద్మావతి, ఎంపీటీసీ తిమోతి, సర్పంచ్ ఓబుళమ్మ, కల్లూరు ప్రతాప్ రెడ్డి, సూరి, కిరణ్ కుమార్ , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
- బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ముసలమ్మ కట్ట వద్ద వైఎస్సార్ సర్కిల్‌లో మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సమన్వయకర్త శైలజానాథ్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పీటీసీ భాస్కర్, నియోజక వర్గం మహిళా అధ్యక్షురాలు, సర్పంచ్ పార్వతి, మాజీ జెడ్పీటీసీ గువ్వల శ్రీకాంత్ రెడ్డి, నాయకులు పూల నారాయణస్వామి, మిద్దె కుళ్లాయప్ప, పూల నారాయణస్వామి, నాగలింగారెడ్డి, పూల నారాయణస్వామి, శ్రీనివాస నాయక్, చికెన్ నారాయణస్వామి, నందినేని మల్లికార్జున, నరేష్, అంజి, ముసలన్న, లక్ష్మిరెడ్డి, చంద్ర, నందినేని సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.
- పుట్లూరులో నిర్వహించిన వైఎస్సార్ జయంతి కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త సాకె శైలజానాథ్, మండల కన్వీనర్ పొన్నపాటి మహేశ్వరరెడ్డి, ఎంపీపీ బి.రాఘవరెడ్డి, శింగనమల మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మెన్ మూలి వెంకటరామిరెడ్డి, జిల్లా కార్యదర్శి రమణయాదవ్, వైఎస్సార్ వలంటీర్ విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జయరామిరెడ్డి, సర్పంచ్‌లు మహేశ్వరరెడ్డి, ఓబులేసు, జనార్ధన్‌నాయుడు, రామాంజనేయులు, నాయకులు నాగేశ్వర రెడ్డి, శివారెడ్డి, రమణారెడ్డి, రామాంజుల రెడ్డి, రామమోహన్‌రెడ్డి, నరసింహారెడ్డి, సుధాకరరెడ్డి, నారాయణస్వామి, కంచెం శ్రీనివాసుల రెడ్డి, దినేష్‌రెడ్డి, బైహేశ్వరరెడ్డి, హరి, నాగభూషణం, శేషు, మల్లికార్జున, లగినేని శేఖర్, నరేష్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దవడుగూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద జయంతి వేడుకలను నిర్వహిస్తున్న నాయకులు.



నార్పలలో..



గార్లదిన్నెలో శైలజానాథ్‌కు కేక్ తినిపిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



యల్లనూరులో..



పుట్లూరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న శైలజానాథ్

ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్ వితరణ



ప్రభుత్వాస్పత్రికి ఆక్సిజన్ కాన్సన్ ట్రేటర్‌ను అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గుత్తి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని మంగళవారం గుత్తి ప్రభుత్వాసుపత్రికి వైఎస్సార్ సీపీ జిల్లా నాయకుడు బళ్లారి రాజ్‌కుమార్‌రెడ్డి ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్‌ను వితరణ చేశారు. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఎల్లప్పకు జిల్లా నాయకుడు మంజునాథ్‌రెడ్డి చేతుల మీదగా ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్‌ను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్‌బీ, పట్టణ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, సీవీ రంగారెడ్డి, రామ సుబ్బారెడ్డి, బ్రహ్మకుమార్, మధు, వెల్డింగ్ రవూఫ్, గుత్తి ఆర్ ఎస్ తోళ్ల షాపు కాలనీ హరి, పవన్, రమేష్ రెడ్డి, కటిక అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పోలింగ్ బూత్ లెవల్ అధికారులకు శిక్షణ

శింగనమల: నియోజకవర్గంలోని పోలింగ్ బూత్ లెవల్ అధికారులకు ఈ నెల 9 నుంచి 17వ తేదీ వరకూ ఎలక్టోరల్ మేనేజ్‌మెంట్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ మల్లికార్జునుడు తెలిపారు. రోజూ 50 మందికి శిక్షణ అందిస్తామన్నారు. ఈశిక్షణ కార్యక్రమం బుక్కరాయసముద్రంలోని సిద్దరాంపురం రోడ్డుకు ఉన్న ఆర్డీటీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తామన్నారు.

చేతి వృత్తిదారులకిచ్చిన హామీలు నెరవేర్చాలి

తాడిపత్రి రూరల్: చేతి వృత్తులదారులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మంగళవారం సీపీఐ నాయకులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డీటీకి అందజేశారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి చిరంజీవి, సహాయ కార్యదర్శులు నాగేంద్ర, అబ్రహం, సమైఖ్య అధ్యక్ష, కార్యదర్శులు సూరి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



వెన్నపూస వెంకటరామిరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

యాడికి: వైఎస్సార్ సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెన్నపూస వెంకటరామిరెడ్డిని మంగళవారం మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సన్మానించారు. మండలంలోని రాయలచెరువు, పుప్పాల, చిక్కేపల్లి గ్రామాలకు చెందిన జిలాన్‌భాష, దేవేంద్ర యాదవ్, అశోక్ రెడ్డి, ఈశ్వర రెడ్డి, బాలా నారాయణ రెడ్డి, స్వామి బయపురెడ్డి తదితరులు నాయకులు పాల్గొన్నారు.

చదువుతోనే ఉత్తమ భవిష్యత్

గుంతకల్లు: ప్రతి విద్యార్థికీ చదువుతోనే ఉత్తమ భవిష్యత్ సాధ్యమని వక్తలు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక రాజేంద్రప్రసాద్ మున్సిపల్ హైస్కూల్‌లోని దాదాపు 600 మంది విద్యార్థులకు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్టీల్ ప్లేటులను పంపిణీ చేశారు. ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు గోపా జగదీష్, కందూరి కృపాకర్, కోశాధికారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ప్రభాకర్, సుబ్రహ్మణ్యం, హెచ్ఎం రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

గుత్తి కోటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి

గుత్తి: గుత్తి కోటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు ఆ కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయ భాస్కర్, ఉపాధ్యక్షుడు సుధాకర్ నాయుడు , సభ్యులు విన్నవించారు. గుత్తి కోట దిగువ భాగంలో ఉన్న ఫిరంగులను ఎంపీ మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగాఎంపీని కోట సంరక్షణ సమితి సభ్యులు సన్మానించారు.

పది ప్రతిభావంతులకు నగదు వితరణ

పామిడి: ఎంఈఓ జయానాయక్ తన తండ్రి గంగానాయక్ జ్ఞాపకార్థం పది ప్రతిభావంతులకు నగదు ప్రోత్సాహానికి గాను మంగళవారం రూ.10 వేలు వితరణ చేశారు. స్థానిక టీసీ హైస్కూల్‌లో ఈ నెల 10న నిర్వహించే గ్రాండ్ పేరెంట్స్ మీటింగ్‌లో ప్రతిభావంత విద్యార్థులకు నగదు బహుమతులు అందజేయనున్నట్లు ఎంఈఓ తెలిపారు.

యాడికి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులను మంగళవారం తాడిపత్రి విశ్రాంత ఉద్యోగులు అందించారని హెచ్ఎం సీతారామాంజనేయులు తెలిపారు. విద్యార్థిని దేదీప్యకు రూ.5వేలు, విక్రంరెడ్డికి రూ.3వేలు తరుణికి రూ.2 వేలను అందించారు. అలాగే పాఠశాలలో నిర్మించనున్న భోజనశాల భవనానికి విశ్రాంత హెచ్ఎం చంద్రశేఖర్, రూ.25 వేలు, యాడికి ఉన్నత పాఠశాల పూర్వ ఉపాధ్యాయుడు అశ్వర్థరెడ్డి రూ.10 వేలు అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు సత్యప్రకాష్ రెడ్డి, సభ్యులు అశ్వర్థ రెడ్డి, హనుమంత రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రమణ రాజు, చంద్ర శేఖర్, కృష్ణయ్య, కరుణాకర్, పుల్లారెడ్డి, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

జలధికి తరలిన పీర్లు



యర్రగుంట్లలో అగ్ని గుండ ప్రవేశం చేస్తున్న పీర్లు

గార్లదిన్నె: మండల కేంద్రం గార్లదిన్నెతో పాటు యర్రగుంట్ల, ముకుందాపురం, మర్తాడు, కల్లూరు, పి.కొత్తపల్లి గ్రామాల్లో కొలువుదీరిన పీర్లు మంగళవారం జలధికి తరలి వెళ్లాయి. ఈ సందర్భంగా పీర్లను భక్తులు దర్శించుకుని చక్కెర చది వించారు. సాయంత్రం ఆయా గ్రామాల్లో మంగళ వాయిద్యాల నడుమ పీర్లు అగ్ని గుండం ప్రవేశం చేసి, జలధికి తీసుకెళ్లారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.